# ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీ

## -ఒకరి మృతి...మరొకరికి తీవ్ర గాయాలు

**దౌల్తాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామానికి చెందిన షాబుద్దీన్ (38), కే.రాములు మంగళ వారం పని నిమిత్తం దౌల్తాబాద్‌కు ద్విచక్రవాహనంపై వస్తుండగా నందారం గ్రామానికి చెందిన కావలి ప్రకాశ్, శంకరమ్మలు రావుల్‌పల్లి నుంచి దౌల్తాబాద్‌కు ద్విచక్రవాహనంపై వస్తుండగా మండల కేంద్రం లోని మినీ ట్యాంకు బండ్ దగ్గర ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ సంఘటనలో షాబుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందగా కే.రాములు, కావలి ప్రకాశ్, శంకరమ్మలకు తీవ్ర గాయాలు కావడంతో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్‌కుమార్ తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## కారు ప్రమాదం..ముగ్గురికి గాయాలు

**శామీర్‌పేట్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** బైక్‌ను తప్పించబోయిన కారు చెట్లలోకి దూసుకెళ్లగా ముగ్గురికి గాయలైన సంఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు (టిఎస్02 ఎఫ్‌ఎఫ్-5760) శామీర్‌పేట్ సమీపంలోని రాజీవ్ రహదారిపై ముందుగా వెళ్తున్న బైక్‌ను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్లలోకి దూసుకెళ్లింది. కారులో ముగ్గురు వ్యక్తులు ఉండగా ఒకరికి కాలు విరుగగా ఇద్దరికి స్వల్ప గాయాలు అ య్యాయి. సమాచారం అందుకున్న శామీర్‌పేట్ పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.



శామీర్‌పేట్ వద్ద జరిగిన కారు ప్రమాద దృశ్యం

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లాలో కో ఆపరేటివ్ సొసైటీ

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లాలో కో ఆపరేటివ్ సొసైటి సర్వసభ్య సమవేశానికి ముఖ్యమఅతిథిగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ఉమ్మడి రంగారెడ్డి (సైబరాబాద్) జిల్లాలో భాగంగా ఉన్నటువంటి కో ఆపరేటివ్ సొసైటిని ఏర్పరుచుకొని జిల్లా పోలీస్ కో ఆపరేటివ్ సొసైటిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని జిల్లాలో పోలీస్ కో ఆపరేటివ్ సొసైటిని జిల్లా పోలీస్ అధికారుల సంక్షేమ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఇద్దరు సభ్యులను తీసుకొని సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సొసైటిలో 800 సభ్యులు, 7మంది కార్యవర్గ సభ్యులు ఉన్నారు. సిబ్బంది ఏమైనా సమస్యలు ఉన్నట్ల అయితే నేరుగా సొసైటి కార్యవర్గ సభ్యులను అడిగి తెలుసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కొరకు ఎల్లప్పుడు ముందు వరసలో ఉంటామని తెలిపారు. సమావేశానికి హాజరైయ్యాన సిబ్బందికి సొసైటి విధివిధనాలా గురించి తెలిపి కో ఆపరేటివ్ సొసైటి రికార్డులను పరిశీలించారు. ఈ కో ఆపరేటివ్ సొసైటికి జిల్లా ఎస్పీ ప్రెసిడెంట్‌గా అదనపు ఎస్పీ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్ రావు, ఎఆర్ డిఎస్‌బి వీరేషం, ఇన్స్‌పెక్టర్ రాజు, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ వెంకటేశం, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ,సిబ్బంది, పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు



అక్రమ నిర్మాణాలను జేసిబితో కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు

**కీసర, ఆగస్టు1, ప్రభాతవార్త:**
అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని రాంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మాణం చేస్తున్న 3 సెల్లార్‌లు, 4 షెడ్‌లను కూల్చివేయడం జరిగింది. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ నిర్మాణ దారులు ఎవరైనా మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. అన్ని అనుమతులు పొంది నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణములు చేపట్టాలని సూచించారు. అనధికార నిర్మాణములు చేపడితే ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ కరుణాకర్, ఆర్ఐ కిషోర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో కూత...షాద్‌నగర్ రాక



☛ షాద్‌నగర్‌కు మెట్రోరైలు ప్రకటన చేసిన కెటిఆర్

☛ ఏ ఇద్దరు కలిసిన ఇదే చర్చ ☛ శరవేగంగా అభివృద్ధి వైపు దూసుకుపోనున్న షాద్‌నగర్

**షాద్‌నగర్, ఆగస్టు 1, (ప్రభాతవార్త) :**

**సంచలనాలకు మారు పేరు... అభివృద్ధికి చిరునామగా మారిన షాద్‌నగర్ గడ్డ... మరో కల్కితురాయిని తనలో చేర్చుకోవడంలో నిమాగ్నమైంది... అదే మెట్రో రైలు... హైదరాబాదు రూపురేఖలు పూర్తిగా మార్చివేసిన మెట్రో రైలు... భవిష్యత్తులో శంషాబాద్ నుంచి కొత్తూరు మీదుగా షాద్‌నగర్‌కు చేరనుంది. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేసిన ప్రకటనతో మెట్రో కూత... షాద్‌నగర్ రానుంది.... దీంతో దినదినాభివృద్ధి చెందుతున్న మినీ ఇండియా (షాద్‌నగర్) మరింత వేగవంతంగా అభివృద్ధి చెందనుంది...**

**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ షాద్‌నగర్...**

హైదరాబాద్ మహానగరానికి కూత వేటు దూరంలో ఉన్న షాద్‌నగర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 2004, 05 లో రియాల్ భూం రావడంతో దినదినాభివృద్ధి చెందుతున్న షాద్‌నగర్ తెలంగా ణ రాష్ట్రం ఏర్పాటు తరువాత శరవేగంగా అభివృద్ధి చెందింది. ఎన్నో పరిశ్రమలు ఇక్కడ నెలకొన్నాయి. ఎన్నో ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తున్న ఇక్కడి ప్రాంతం ఓ మినీ ఇండియాగా రూపాంతరం చెందింది. దీంతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు. ఆర్థికంగా, పరిశ్రమికంగా అభివృద్ధి చెందిన షాద్‌నగర్ గడ్డ సంచలనాలకు, అభివృద్ధికి చిరునామగా మారింది. ఒకప్పుడు బ్రతుకుదేరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి నుంచి నేడు దేశంలోని ప్రతి ఒక్కరికి బ్రతుకుదేరువుకు అడ్డాగా మారింది ఈ షాద్‌నగర్. ముఖ్యంగా శంషాబాద్ విమానశ్రయంతో షాద్‌నగర్ రూపురేఖలే మారిపోయానడంతో అతిశయోక్తి లేదు.

**మినీ ఇండియా (షాద్‌నగర్)లో మరో కల్కితురాయి.**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ షాద్‌నగర్ వరకు మెట్రో రైలు తీసుకొస్తామని ప్రకటించడంతో మినీ ఇండియా (షాద్‌నగర్)లో మరో కల్కితురాయి చేరనుందని పలువురు పేర్కొంటున్నారు. మెట్రో రైలు షాద్‌నగర్ రావడం సాధ్యమైతే ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, షాద్‌నగర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా షాద్‌నగర్ నుంచి ఉన్నత చదువుల కోసం, ఉద్యోగాల కోసం, వ్యాపారాల కోసం హైదరాబాద్‌లో ఉండే చాలా మంది సొంత గ్రామాల నుంచే వెళ్లే సదుపాయాలు కలుగుతాయని ఇక్కడి వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అంజన్న కృషి వల్లే ఇదీ సాధ్యం....**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన అంజయ్యయాదవ్ షాద్‌నగర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని విధాలుగా షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కొత్తూరు నుంచి షాద్‌నగర్ వరకు పాత జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చారు. అదేవిధంగా పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో లింగారెడ్డి గూడ శివారులో అన్ని సౌకర్యాలతో నూతన ప్రభుత్వాసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా జరుగు తున్నాయి. విధ్య పరంగా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి గురుకుల పాఠశాలలు, షాద్‌నగర్‌లో మైనార్టీ పాఠశాల, డిగ్రీ కళాశాల, పారమెడికల్ కళాశాల, ప్రతి మండలంలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలలు, ఇంటింటికి నల్లా, అంతర్గాత కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణాలు, వైకుంఠధామాలు ఇలా అభివృద్ధి లక్ష్యంగా తన వంతుగా నిర్విరామంగా కృషి చేస్తు నిరంతరం ప్రజల మధ్య ఉంటున్నాడు. అదే పట్టుదల, కృషితో నేడు షాద్‌నగర్‌కు మెట్రో రైలు తీసుకువచ్చే దిశగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రయత్నాలు చేస్తున్నారు. షాద్‌నగర్ ప్రాంతా అభివృద్ధికి ఏది కావాలన్న, ఏదీ తేవాలన్నా అది కేవలం ఎమ్మెల్యే అంజన్నకే సాధ్యం. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, మంత్రి కేటీఆర్‌ను ఒప్పించి మరీ తనకు కావాల్సిన పనులు, పథకాలు షాద్‌నగర్‌కు తీసుకువస్తారనే పేరుకు నిదర్శనంగా ఈ మెట్రో రైలు ప్రకటన నిలుస్తుందని పలువురు వాపోతున్నారు.

**ఏ ఇద్దరికి కదిలించిన మెట్రో రైలు పైనే చర్చలు...**

మెట్రో రైలు షాద్‌నగర్ రానుండటంతో షాద్‌నగర్ అభివృద్ధిలో మరో కల్కితురాయి చేరబోతుండటంతో ఇక్కడి ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది పలువురు నిపుణులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కేటీఆర్ ప్రకటన షాద్‌నగర్‌లో ఒక్కసారిగా చర్చగా మారింది. ఏ ఇద్దరు కలిసిన మెట్రో రైలుపైనే చర్చలు చేసుకుంటున్నారు. షాద్‌నగర్‌కు మెట్రో వస్తే ఏలా ఉంటుందని, ఎంత అభివృద్ధి జరుగుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌కు ప్రతినిత్యం వెళ్లే ప్రయాణీకులైతే ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





షాద్‌నగర్ పట్టణం ముఖ్యకూడలీ

### షాద్‌నగర్ రూపురేఖలు మారనున్నాయి

షాద్‌నగర్‌కు మెట్రో రైలు రాకతో షాద్‌నగర్ రూపురేఖలు మారనున్నాయి. భవిష్యత్తులో షాద్‌నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి వెలకట్టలేనిదని, నిరంతరం ప్రజల మధ్య ప్రజల కోసం పనిచేసే నాయకుడు మనకు దొరకడం చాలా సంతోషంగా ఉంది. మరోసారి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని, ప్రజలు ఆయన పాలనను కోరుకుంటున్నారు.

**- లక్ష్మీరమేష్, సర్పంచ్ అయ్యవారిపల్లి.**

### మెట్రో రైలుతో ఎంతో మేలు...

షాద్‌నగర్‌కు మెట్రో రైలు వస్తే ఎంతో మేలు జరుగుతుందని, పెరుగుతున్న ఇంధనం ధరలతో బస్సు ఛార్జీలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, డైలీ హైదరాబాద్‌కు ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. మెట్రో రైలు వస్తే మా గమ్య స్థానాలకు త్వరగా చేరుకొని పనులు పూర్తి చేసుకొని తిరిగి ఇంటికి చేరుకుంటాం. షాద్‌నగర్‌కు మెట్రో రైలు పొడిగిస్తామని ప్రకటించిన మంత్రి కేటీఆర్‌కు, అందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అంజన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు....

**- కృష్ణాజీ, రాష్ట్ర కార్మిక నాయకుడు, షాద్‌నగర్.**

# గొల్ల కురుమల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**
గొల్ల కురుమల అభ్యున్నతి కొరకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్‌గూడలో మంగళవారం 12 యూనిట్లకు గొర్రె పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇస్మాయిల్ ఖాన్‌గూడ గ్రామస్తులకు 8 యూనిట్లు, యంనంపేట్ గ్రామానికి 4 యూనిట్ల గొర్రెలను, యూనిట్‌కు 21 చొప్పున గొర్రె పిల్లలను పంపిణీ చేసినట్లు మండల పశువైద్యాధికారి పద్మిని తెలిపారు. గొర్రె కాపరులకు గొర్రె పిల్లలను పంపిణీ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని కులవృత్తులను ఆదుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. గొల్లకురుమ అభ్యున్నతి కొరకు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల యూనిట్లు పంపిణీ జరుగుతుందని అన్నారు. గొర్రె కాపరులు తమ వృత్తిలో రాణించడానికి ప్రభుత్వం అందజేసే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం దాదాపు 20 లక్షల లీటర్ల సామర్థ్యం కల్గిన ఉపరితలవాటర్ ట్యాంకును మంత్రి పరిశీలించారు. త్వరితగతిన ట్యాంకు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు సత్వరమే తాగునీటిని అందించాలని వాటర్ వర్క్స్ అధికారులను మంత్రి ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి శేఖర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ఎస్. రాంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, నర్రీ ధనలక్ష్మికాశయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, ఎస్. సాయిరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గొంగళ్ల స్వామి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అచ్చిని నర్సింహ, మండల గొర్రె కాపరుల సంఘం నాయకుడు మేకల కుమార్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, నర్రీ కాశయ్య, అబ్బవతి నర్సింహ, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



ఇస్మాయిల్‌ఖాన్ గూడలో గొర్రె కాపరులకు గొర్రె పిల్లలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.

# మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు వరకు మెట్రో పరుగులు

- ముఖ్యమంత్రి కెసిఆర్ కృతితో సాధ్యం
- శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో
- కందుకూరు మండల సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నాం : విద్యాశాఖ మంత్రి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1, (ప్రభాతవార్త) :**
పల్లె ప్రగతి ద్వార పల్లెలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కందుకూరు మండల అభివృద్ధి పనుల పురోగతి, నూతనంగా చేపట్టాల్సిన వాటిపై సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులతో కలిసి సమీక్షించారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్‌వైఆర్ గార్డెన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... మండలంలో కొనసాగుతున్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేయాలని ఆదేశించారని ఆ మేరకు గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాల్లో పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు వసతి ఉంటే జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా నెలకు 3 వేలు మెయింటైన్స్, 10 వేల రూపాయల పుస్తకాలు అందివ్వనునట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో రిడింగ్ రూమ్‌లు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని, పాఠశాలలను సందర్శించాలని సూచించారు. బీసీ రుణాలు, గృహ లక్ష్మీ, దళిత బంధు లాంటి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చొరవ చూపాలన్నారు. గతంలో ఎన్నాడు లేనివిధంగా అధిక నిధులు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల మహేశ్వరం పర్యటనలో భాగంగా ప్రకటించిన గ్రామానికి 15 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులతో ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేయాలన్నారు. గ్రామాలో చేసిన అభివృద్ధి పనులను చెప్పుకోవాలని, విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి ఇంకా చేపట్టాల్సిన పనులపై తెలుసుకోవాలన్నారు. గ్రామాలు సస్యశ్యామలంగా మారాని నిరంతరం నిధులు ఇస్తూ కృషి చేసునతన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు దన్యవాదాలు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ జంగారెడ్డి, మార్కెట్ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి సొసైటీ ఛైర్మన్ చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షుడు జయేందర్‌ముదిరాజ్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

# దాటేందుకు దారేది?

- -500మీటర్ల పైగా పొడవున డివైడర్‌పై రేలింగ్
- -ఇబ్బందులు పడుతున్న మహిళలు, పిల్లలు, వృద్ధులు
- -మధ్యలో దారి ఇవ్వాలని ప్రజలు, వ్యాపారస్థుల డిమాండ్
- -స్పందించాలని పాలకులు,అధికారులకు ప్రజల విజ్ఞప్తి



ఆమనగల్లు పట్టణంలో ప్రమాదభరితంగా రేలింగ్ దాటుతున్న వృద్దుడు

**ఆమనగల్లు,ఆగస్టు01, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారి 765 డివైడర్‌పై ఏర్పాటు చేసిన రేలింగ్ పాదచారులకు ఇబ్బందిగా మారింది. సుదూర పొడవున రేలింగ్ ఏర్పాటు చేయడంతో రోడ్డుకు కుడి ఎడమలకు వెళ్ళేవాళ్ళకు ఇబ్బందిగా మారింది. ఆర్టీసీ బస్టాండ్ నుండి మార్కెట్ యార్డు వరకు 500 మీటర్ల పొడవున ఎక్కడ దారి ఇవ్వకపోవడంతో పాదచారులు రేలింగ్ ఎక్కి ప్రమాదభరితంగా రోడ్డు దాటుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్దులు, పిల్లలు ఇబ్బందులకు గురౌతున్నారు. ఈప్రాంతం వర్తక,వాణిజ్య కేంద్రానికి ప్రధానం కావడంతో వ్యాపారం సజావుగా సాగకుండా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందంటున్నారు. వ్యాపారం పూర్తిగా దెబ్బతింటున్నాయని, ఎక్కడి వారు అక్కడే అనే నానుడితో వ్యాపారాలు నడుస్తున్నాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వస్త్ర వ్యాపారం, ఆసుపత్రులు, హోటల్స్, పాఠశాలలు సమస్య ఎదుర్కుంటున్న జాబితాలో ఉన్నాయి. ఈప్రాంతంలో అధిక సంఖ్యలో ఆసుపత్రులు ఉండడంతో రోగులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు అటూ ఇటూ దాటేందుకు మధ్యలో ఒకచోట దారి వదిలి ఉంటే బాగుంటుందని అధికశాతం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పాదచారులు రోడ్డు దాటాలంటే సుదూరంగా నడిచి వెళ్ళవలసి వస్తుంది. మరికొంతమంది రేలింగ్ ఎక్కి దిగి రోడ్డు దాటుతున్నారు. వృద్దులు కూడా సర్కస్ ఫీట్ చేయకతప్పడంలేదు. ఇది ప్రమాదభరితంగా కనిపిస్తుంది. వాహనాలు ఢీకొట్టే ప్రమాదాలు పొంచిఉన్నాయంటున్నారు. బస్టాండ్ నుండి మార్కెట్‌యార్డు వరకు మధ్యలో ప్రజలకు అనువైన ప్రాంతంలో యూటర్న్‌కు అవకాశం కల్పిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందంటున్నారు. యూటర్న్ సౌకర్యం కల్పించే ప్రాంతంలో వాహనాల వేగనియంత్రణకు కళ్ళెం వేసేలా చర్యలు చేపడితే ఎటువంటి ప్రమాదాలు నెలకొనవని పలువురులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల ఇబ్బందులను మున్సిపాలిటీ పాలకులు, అధికారులు సమస్యను గుర్తించి జాతీయ రహదారి అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజాసమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## 3వ తేదీన జాబ్‌మేళా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు1, ప్రభాతవార్త:**
ఈ నెల 3వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ చేసిన యువతి యువకులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌ఐసి. ఇన్. జిఓవి. ఇన్. పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9866465024కి ఫోన్ చేయగలరని తెలిపారు.

## పంచాయతీ కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి



జిపి కార్మికులకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, నాయకులు

**యాచారం, ఆగస్టు 1 ప్రభాతవార్త**
గ్రామపంచాయితీ కార్మికులకు వేతన పెంపు, ఉద్యోగ భద్రతలను నెరవేర్చడంలో తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు మంగళవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరీ చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం భాదాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా నిరుపేదలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదల సంక్షేమానికి మేలు జరిగిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్యశ్రీ, ఫించన్ల పెంపు జరిగిందన్నారు. ఉచిత విద్యుత్, అన్ని వర్గాలకు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీఎంబర్స్‌మెంట్ అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీరనున్నాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుక మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ చిర్ర యాదమ్మ, ఎంపిటిసిలు లక్ష్మీపతిగౌడ్, జ్యోతి అరవింద్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ, సీనియర్ నాయకులు మహ్మద్ గౌస్, జిల్లా నాయకులు ఉప్పల భాస్కర్ గుప్తా, విక్కీ, పాండురంగారెడ్డి, మంకాల దాసు, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ సర్వేక్షన్‌పై రాష్ట్ర,జిల్లా అధికారుల పరిశీలన

**దోమఆగష్టు 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో గ్రామాల అబివృద్ది కోసం అమలు చేస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ పథకం ఎలా నడుస్తున్నదని అధికారులు మంగళవారం నాడు మండల పరిదిలోని దిర్సంపల్లి తాండాలో పరిశీలించారు. గ్రామాలో స్వచ్ఛ బారత్ కార్యక్రమము ద్వారా కేంద్రప్రభుత్వం నుండి మంజురు చేసిన మరుగుదొడ్లు గ్రామస్తులు సక్రమంగా వాడుకుంటున్నారా, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు వాడకం, మురుగుకాల్వల నిర్మాణం, సిసిరోడ్ల పరిశీలిన, అంగన్‌వాడి కేంద్రాలు, పంచాయతీ కార్యాలయంలో ఏర్పాట్లపై పరిశీలన జరిపారు. మారుమూల గ్రామాలు, తాండాలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని అబివృద్ది చెందాలని కేంద్ర స్వచ్ఛ సర్వేక్షన్ బృందం అదికారి శివకుమార్ తాండా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డిఆర్‌డివో క్రిష్ణన్, దోమ యంపిడివో జయరాం, ఏపిడి సరళకుమారి, ఏపిఎం సురేశ్, ఏపివో దస్తయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గోన్నారు.



.గ్రామాల్లో అబివృద్ధిని పరిశీలిస్తున్న అధికారులు

## ఘట్‌కేసర్ తహసీల్దార్ విజయలక్ష్మికి పదోన్నతి

### -భద్రాచలం ఎస్‌జీడీసీగా బదిలీ



పదోన్నతి పొందిన తహశీల్దార్ విజయలక్ష్మిని శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

**ఘట్‌కేసర్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మికి పదోన్నతి లభించింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణాలోని 81 మంది తహశీల్దార్‌లకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఘట్‌కేసర్ మండల తహశీల్దార్‌గా 3 సంవత్సరాలకు పైగా పనిచేసిన విజయలక్ష్మిని పదోన్నతిపై భద్రాచలం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఎస్‌జీడీసీగా ఆమెకు ప్రమోషన్ రావడం పట్ల తహసీల్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, సర్వేయర్ జగదీష్, విఆర్ఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేసిన బదిలీల్లో భాగంగా నూతన తహశీల్దార్ బుధవారం వచ్చి విధుల్లో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్ట్ ఆర్థిక సాయం



ఎదులాబాద్‌లో మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా ఆర్థికసాయం అందజేస్తున్న, ప్రజా ప్రతినిధులు, నాయకులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన బాలమైసని దశరథ, గాయరు యాదగిరి, పూస భార్గవి, కన్నెబోయిన బాల్‌రాజులు అనారోగ్యంతో మృతిచెందారు. ఈవిషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆర్థికసాయం చేయాలని కోరారు. ఈమేరకు మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా మృతిచెందిన కుటుంబాలకు ఒక్కరికి రూ.5 వేల చొప్పున రూ.20 వేలు కేటాయించగా నాయకులు అందజేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ఐదువేల చొప్పున ఆర్థికసాయాన్ని పంపిణీ చేశారు. ఈకార్యక్రమమలో మాజీ సర్పంచ్ బట్టె శంకర్, మాజీ ఎంపిటిసి మంకం రవి, వార్డుసభ్యులు చుక్కల రాంచందర్, గుండ్ల అంజనేయులు, కోఆప్షన్‌సభ్యులు ఎంకె.నాగరాజు, సొసైటీ మాజీ డైరెక్టర్ జవాజి సత్తయ్య, ట్రస్టు ప్రతినిధి వేణుగోవిందుడు, గ్రామ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు అల్లం శంకర్, ప్రధానకార్యదర్శి కొత్తన్‌ఫోన్ చిరంజీవి, నాయకులు బట్టె లక్ష్మణ్‌రావు, పూస సురేందర్, మెంగ బాలక్రిష్ణ, నడిమింటి వెంకటేశ్, అరుట్ల బాల్‌రాజు, గుండ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్‌సీనగర్‌కు బస్సు పునరుద్ధరించాలని వినతి



చెంగిచర్ల డిఎం కవితకు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్

**ఘట్‌కేసర్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కాలనీకి రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని 2వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మంగళవారం చెంగిచర్ల డిపో మేనేజర్ కె.కవిత, సహాయ మేనేజర్ అనందరావులకు వినతిపత్రం అందజేశారు. ఎన్ఎఫ్‌సీనగర్‌కాలనీకి గతంలో బస్సు సౌకర్యం ఉండేదని అధికారులు రద్దు చేశారని ఆమె తెలిపారు. ఎన్ఎఫ్‌సీనగర్ నుంచి హైదరాబాద్ నగరానికి ప్రజలు వివిధ పనుల నిమిత్తం వెళ్తుంటారని, ఉద్యోగులు, విద్యార్థులు విద్యా, ఉద్యోగాల రీత్యా నిత్యం కాలనీ నుంచి సిటీకి రాకపోకలు సాగిస్తుంటారని ఆర్టీసీ బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉందని ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు నడపాలని ఆమె కోరారు. ఉదయం 7 గంటలకు ఎన్ఎఫ్‌సీనగర్ నుంచి సికింద్రాబాద్ వరకు, సాయంత్రం 6:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి ఎన్ఎఫ్‌సీనగర్‌కు, సాయంత్రం 7:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి ఎన్ఎఫ్‌సీనగర్ కాలనీకి బస్సులు వేయాలని కౌన్సిలర్ రమాదేవి విజ్ఞప్తి చేశారు.

## నేడు ఆర్‌ఓబీ అసంపూర్తి పనులు ప్రారంభం

### -కెఎల్, ఎస్ఎం చెక్కుల పంపిణీ..మంత్రి రాక

**ఘట్‌కేసర్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన అసంపూర్తి పనులు తిరిగి ప్రారంభించడానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి బుధవారం విచ్చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జ ంగయ్యయాదవ్ తెలిపారు. రైల్వేగేటుపై నిర్మిస్తున్న వంతెన పనులు భూసేకరణపై బాధితుల కోర్టుకేసు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, నిధులు సరిపోక కోర్టును ఆశ్రయించడంతో గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోగా మంత్రి ఆదేశాలతో ఆర్అండ్‌బి అధికారులు తిరిగి టెండర్ వేశారు. పాత కాంట్రాక్టర్‌ను రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడంతో గురుకుల్ వైపు పెండింగ్‌లో ఉన్న శ్లాబుల పనులు చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి మల్లారెడ్డి బుధవారం తిరిగి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించనుండటంతో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు కాంట్రాక్టర్‌తో చర్చించి జేసీబీతో శుభ్రం చేయించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10:30గంటలకు మంత్రి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అనంతరం వంతెన పనులు ప్రారంభిస్తారని తెలిపారు. మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసీ మేకల నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్ ఉన్నారు.



ఘట్‌కేసర్‌లో ఆర్ఓబీ వద్ద జేసీబీతో శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

# ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

- అంగన్‌వాడీ .. అమ్మలకు ఒడి
- తగ్గిన బాలింత, శిశు మరణాలు
- ఆట పాటలతో పిల్లలకు చదువులు



తల్లులకుఅవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

**నారాయణఖేడ్, మనూరు, సిర్గాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ఈనెల 1వ తేది నుంచి ది తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. బాల బాలికలకు, గర్భవతులకు, పేద మహిళలకు పుష్టికరమైన ఆహారం అందించడానికి ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను ప్రవేశపెట్టింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వ పర్యవేక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఏడు నెలల బాలలకు, , ఆరు సంవత్సరాల లోపు బాల బాలికలకు సరైన పౌష్టికాహారం అందిస్తున్నారు. నాలుగు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆట పాటలతో చదువు నేర్పడం పౌష్టికాహారం అందించడం మహిళాలకు గర్భం దాల్చిన నుచి ప్రసావనంతరం వరకు పిల్లలకు ఆరు సంవత్సరాల వరకు పౌష్టికారం అందించడం ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తుంది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల ఏటికేడు శిశు.. మరణాల రేటు తగ్గుముఖం పడుతున్నాయి. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలంలో 57 అంగన్వాడీ కేంద్రాలు, నారాయణఖేడ్, నిజాంపేట మండలంల్లో 111, నాగల్‌గిద్దా లో 67, కంగ్టిలో 72, సిర్గాపూర్‌లో 54 అంగన్వాడీ కేంద్రాల్లోలన పలువురు బాలింతలు, గర్భిణీ స్త్రీలు చిన్నారులకు అందిస్తున్నారు. మొత్తం నియోజకవర్గంలోని 361 అంగన్వాడీ కేంద్రాల్లో ఆగస్టు 1వ తేది నుంచి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు జరుపనున్నట్లు సీడీపీఓ సూజత తెలిపారు. నియోజవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఆరోగ్య పథకంకింద తల్లులకు ఒక ప్యాకెట్ పౌష్టికాహారం, అదే విధంగా పిల్లలకు నెలకు 8 చొప్పున రెండు దఫాలుగా 16గుడ్లు ఇవ్వనున్నారు. అదే విధంగా ఒక పూట బోజనం అందించడంతోపాటు పాలు సైతం ఇవ్వడం ద్వారా ఆరోగ్యం పరిరక్షణ జరుగుతుంది. చంటి పిల్లలకు ఎదుగుదలకు ఏడు నెలల నుంచి సంవత్సరాల వరకు పిల్లలకు గుడ్లతో పాటు ఒకొక్కరికి ఒక్క ప్యాకెట్ బాలామృతం పంపిణీ చేయడం జరుగుతుంది. సమయానుసారంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎదుగుదల ఆరోగ్య సంరక్షణకై ఎత్తు బరువులతో పాటు వారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి లోపం ఉన్న వారికి సరైన మందులతో పాటు, అంగన్వాడీ సెంటర్లతో బలమైన పౌష్టికారం అందించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు పిల్లలకు ఆలసట లేకుండా చదువుతో పాటు ఆట పాటలతో చదువు కొనసాగిస్తున్నారు. పూర్వ ప్రాథమిక విద్యను బొమ్మల ద్వారా, చార్టుల ద్వారా ఆడుతూ పాడుతూ విద్య బోధనలు నేర్పించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆయా గ్రామ ప్రజలకు , తల్లులకు సమయానుసారంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి వాటిపై అవగాహన జరుగుతుంది. అంతే కాకుండా కేందాల్లో పోషణ అభియన్ లాంటి కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలు, గర్భిణులకు, అవగాహన కల్పిస్తుంటారు. అదే విధంగా ప్రతి నెల పిల్లలకి అన్న ప్రాసన,, గర్భవతి మహిళలకు శ్రీమంతం సైతం అంగన్వాడీ కేంద్రాలు అమ్మలకు వరమని చెప్పవచ్చును.



సిసి రోడ్డు నిర్మానం పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ రేఖా ప్రవీణ్

## రూ.30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం

**జోగిపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధి లోని పదో వార్డులో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణం పనులను వార్డు కౌన్సిలర్ రేఖా ప్రవీణ్ మంగళవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుకు ఎస్టీఎఫ్ నిధుల కింద రూ.30లక్షలు కేటాయించారని తెలపారు. ఈ నిధులతో వార్డులో అవసరం ఉన్న చోట సిసి రోడ్డు నిర్మాణం చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం క్రిష్ణ, ఆకుల నాగేష్, కుమ్మరి క్రిష్ణ, చిట్యాల మధు, కుమ్మరి భాస్కర్ తదితరుల పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలతో లబ్ధిపొందాలి : డిఆర్‌డివో



స్వయం సహాయ సంఘం మహిళలతో మాట్లాడుతున్న డిఆర్‌డిఓ శ్రీనివాస్

**పాపన్నపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:** స్వయం సహాయ సంఘాలతో మహిళలు లబ్దిపొంది ఆర్థికంగా స్థిరపడాలని డిఆర్‌డిఓ అనంతుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన యూనిట్లను శ్రీనివాస్ పరిశీలించారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మంచి నూనె తయరీ యూనిట్‌ను, ఆరేపల్లిలో టీ గ్లాసుల తయారీ యూనిట్‌ను, మిన్‌పూర్‌లో బేకరీ, కొత్త లింగయ్యపల్లిలో విస్తరాకుల తయారీ, చీకోడ్‌లో పసుపు కారంపొడి అల్లం వెల్లులి తయారీ యూనిట్లను పరిశీలించారు. పాపన్నపేటలో మహిళలు ఏర్పాటు చేయబోయే వ్యవసాయ పరికరాల అద్దె కేంద్రాన్ని పరిశీలించి తయారు చేసిన, చేయబోతన్న యూనిట్ల ద్వార మహిళలు లబ్దిపొందాలని, చిన్నారులు విద్యను అందుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తపల్లి, ఆరేపల్లి గ్రామాల సర్పంచ్‌లు కుమ్మరి జగన్, శ్రీనాథ్‌రావు, ఐకెపి డిపిఎం మోహన్, ఏపియం జి సాయిలు, సీసీలు యాదయ్య, రాజు, శివరంజన్, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సభ్యత్వాల అందచేత



ఉపాధ్యాయులకు సభ్యత్వాని అందచేసునతన్న పిఆర్‌టియు నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పిఆర్‌టియు సభ్యత్వాల నమోదు కార్యక్రమం శరవేగంగా కొనసాగుతోందని సంఘం మండల అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్ అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని ఆయా పాఠశాలల్లో సభ్యత్వాలు అందచేశామన్నారు. ఉపాధ్యాయుల సమక్షేమమే లక్ష్యంగా పిఆర్‌టియు పని చేస్తోందని, 2023 సంవత్సరానికి సంబంధించి సభ్యత్వాలు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వరాలు, ప్రదీప్‌కుమార్, మొగుడంపల్లి, రాయికోడ్ మండలాల అధ్యక్షులు చంద్రు రాథోడ్, విఠల్, జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి, జహీరాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు యండి రఫిక్ హుస్సేన్, నాయకులు రమేష్ పవార్, గోవర్ధన్, పి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషన్‌కు సన్మానం



బదిలీపై వెళుతున్న మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న పులిమామిడి రాజు

**సదాశివపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సదాశివపేట మున్సిపల్ కమీషనర్ ఎన్ కృష్ణారెడ్డి బదిలీపై వెళుతుండటంతో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. 100 కోట్ల రూపాయలతో పట్టణాభివృద్దికి కమషనర్ చేసిన సేవలను ఈ సందర్భంగా పులిమామిడి రాజు కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కరస్‌గుత్తిలో కాలిదారి కోసం స్థలాన్ని సర్వే చేస్తున్న రెవిన్యూ అధికారులు

## కరస్‌గుత్తిలో రహదారికి సర్వే

**నాగల్‌గిద్ద, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో కాలినడకన వెళ్లేందుకు మంగళవారం రెవిన్యూ అధికారులు భూ సర్వే నిర్వహించారు. గ్రామంలోని 20, 25 సర్వే నంబర్‌లో గ్రామం నుంచి మావినెల్లి వరకు వెళ్లేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల గ్రామ సర్పంచ్ సంజురెడ్డి కాలినడకకు స్థలాన్ని చూపాలని జిల్లా కలెక్టర్‌లకు, స్థానిక శాసన సభ్యులకు పలు మార్లు వినతి చేయగా మంగళవారం రెవిన్యూ సర్వేయర్ గోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది సర్వే చేపట్టారు.

## చండీయాగ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** శ్రీమహతి జ్యోతిష్యాలయం 15వ రోజు సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ రుద్ర చండీయాగ మహోత్సవ పూజలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళవారం పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులను చెల్లించుకున్నారు. అనంతరం వేద పండితులు గురురాజశర్మ ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసదాలు స్వీకరించారు. అనంతరం ఆయనకు పాండురంగారెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజి రెడ్డి, శ్రీకాంత్ పీఎసీఎస్ చైర్మన్, ఏసురెడ్డి,రాజుసేట్ సాయిసంగమేశ్వర్, వెంకట్‌సాగర్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించేదెప్పుడు ?



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేస్తున్న పంచాయితీ కార్మికులు

**ఝరాసంగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల సాధనకోసం మాసం రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేకపోవడం విడ్డూరంగా ఉందని బిఎస్‌పి అసెంబ్లి ఇంచార్జి సిద్దు రావణ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో పంచాయితీ కార్మికులతో కలిసి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి కనువిప్పు చేయాలని వినతి చేస్తూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు ప్రభుత్వం గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుంటే బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అంతకు ముందు పంచాయితీ కార్మికులతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి మండల అధ్యక్షులు ఇస్సం, అసెంబ్లి కార్యదర్శి రాహుల్, బాబురావు, నాయకులు రాజు, ప్రదీప్, యాదగిరి, మోజెస్, బన్నీ, అరుణ్, గోపాల్, పంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షుల సంగమేశ్వర్, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షించిన కార్పొరేటర్

### -పనులు త్వరగా ప్రారంభించాలని సూచన

**రామచంద్రాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో సండే మార్కెట్ వద్ద వార్డు కార్యాలయంలో మంగళవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేదందర్, జలమండలి మేనేజర్ జానర్ధన్‌లకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనుల కొరకు మంజూరైన నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజి పైప్‌లైన్ పనులు త్వరంగా నాణ్యవంతంగా నిర్మించేందుకు శ్రీకారం చుట్టాలని సూచించారు. డ్రైనేజి లైన్ ప్రారంభిస్తే సిసి రోడ్డు వేయుటకు అవకాశం ఉంటుందని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ వివరించారు.

**ఓపెన్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయండి...**

డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్డు రామచంద్రాపురం బస్‌స్టాప్ నుంచి హెచ్‌బి పెట్రోల్ పంప్ ముందు చిన్న పాటి వర్షానికి నీరు రోడులపైనే నిలుస్తుండటంతో ప్రజలు పరేషాన్ అవుతున్నారని, అందుకు నీరు రోడ్డుపై నిలబడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఓపెన్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాధనలు చేయాలని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్, జిహెచ్ఎంసి మాన్సూన్ బృంధం సభ్యులు సూచించారు. అభివృద్ది పనులకు ప్రతిపాదనలు పంపితే నిధుల మంజూరుకు కృషి చేస్తానని పుష్పనగేష్ అధికారులకు సూచించారు.



అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

## సిసి రోడ్డు నిర్మాణం..ప్రజలకు సౌకర్యవంతం



ఘట్‌కేసర్‌లో రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 1, ప్రభాతవార్త:** మంత్రి మల్లారెడ్డి సహకారంతో అవసరమైన చోట్ల సిమెంట్‌రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని 6వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణంలో భాగంగా మట్టి పనులను ఆమె పరిశీలించారు. బస్‌టెర్మినల్ సమీపంలోని ఈవీధిలో గతంలో నీటి పైపులైన్లు, డ్రైనేజీల కోసం రోడ్డుపై తవ్వకాలు జరుపగా రోడ్డు అధ్వాన్నంగా మారి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.10 లక్షలు మంజూరు చేయడంతో రోడ్డు, భవనాలశాఖ అధికారుల ద్వారా ఇక్కడ సిసి రోడ్డు పనులు చేపట్టారు. జేసీబీతో మట్టిని తొలగించి చదును చేసి సీసీ రోడ్డు వేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్‌తో ఆమె చర్చించారు. ఆర్అండ్‌బి ఏఇ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహిముద్దిన్, నాయకులు నరేశ్‌చారీ, కరుణాకర్‌యాదవ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

## ఎంసిపల్లి పీహెచ్‌సీ నూతన భవనంలోకి తరలింపుకు ఏర్పాట్లు



ఎంసీ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న డిఎంహెచ్ఓ శ్రీనివాస్

**శామీర్‌పేట్, ఆగష్టు 2, ప్రభాతవార్త:** మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూతన భవనంలోకి తరలించేందుకు అవసరమైన ఏరా ్పట్లు చేయాలని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు మంగళవారం ఆయన నూతన పిహెచ్‌సీ భవనంలో ఏర్పాట్లపై అధికారులు, సిబ ్బందితో చర్చించారు. ఈసందర్భగా పిహెచ్‌సీలో ఏర్పాటు చేసిన వివిధ విభాగలను ఆయన పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక అందజేశారు. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలని శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు.

## బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామంలో మంగళవారం కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్వెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయకూడదని, బాలల హక్కులు కాపడే విషయంలో అందరూ సహకరించాలన్నారు. సమాజంలో విద్యార్థుల కోసం నాలుగు రకాల హక్కులు కల్పించారని, అవి జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు అని, ఈ హక్కులను మనమే కాపాడుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతె బాల్య వివాహాలు చేయవద్దని ప్రతిజ్ఞ చేయించారు. అలాంటివి మాకు వినపడినా, తెలిస్తే సంబంధిత అధికారులకు, 1098 నెంబర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, చంద్రశేఖర్, ఆనంద్‌కుమార్, నవీన్ కుమార్, సునీత, ధనలక్ష్మీ, సంస్థ ప్రతినిధి సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్సు కోసం ఆర్‌టిఓలో యువత దరఖాస్తు

**మునిపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అర్హులైన యువతంగా డ్రైవింగ్ లైసెన్సులు అందించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం బిఆర్ఎస్ నేత పైతర సాయికుమార్ నేతృత్వంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 75 మంది యువకులు లైసెన్సుల కోసం సంగారెడ్డి ఆర్‌టిఓ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత పైతర సాయికుమార్, మండల పార్టీ అధ్యక్షులు విజయ కుమార్‌లు మాట్లాడుతూ ప్రతి యువత డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, లైసెన్సు లేనిదే వాహనాలు తోలితే కలిగే కష్టాలు, నష్టాలపై వివ రించారు. ఆయా గ్రామాలకు చెందిన 100 మందికి లైసెన్సులు అంద చేయడం జరిగిందని, ఇంకో 5వందల మంది ధరఖాస్తులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిఓ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు నాగేష్, ధరఖాస్తు చేసుకున్న యువత పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఎవో

**వెల్దుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ గ్రామంలో మంగళవారం వరి పంటను మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాటాడుతూ వర్షాల కారణంగా వరి పంటలో ఎక్కువగా కాండం తొలుచు పురుగు ఆశిస్తుందన్నారు. దీనినివారణకు కాట్రాప్ హైడ్రోక్లోరైడ్ 4 గ్రాములు, క్లోరట్ల నీలిప్రోల్ 1.5 ఎంఎల్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవడం వల్ల కాండం తొలచు పురుగు ఉధృతిని తగ్గించ్చవచ్చన్నారు. అలాగే జూన్ 18వ తేదీ వరకు వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతుభీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనికోసం పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డులతో సంబంధిత కార్యాలయంలో ఈ నెల 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రజిత, రైతులు పాల్గొన్నారు.

## సేవలను వేగంగా అందించడమే లక్ష్యం

శామిర్ ఆగస్టు1,ప్రభాతవార్త : ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ,శ్రీకాకుళంలో తన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏథర్ స్పేస్‌ను ప్రారంభించింది.ఇది ఏథర్‌కు తొమ్మిదవ అనుభవ కేంద్రం కాగా,దేశంలో 137వ ది ఏథర్ స్పేస్ ఏథర్ 450 ఎక్స్‌తో పాటు అత్యంత వేగవంతమైన స్మార్టెస్ట్ స్కూటర్లలో ఒకటైన ఏథర్ 450 ఎక్స్‌ప్రోని రిటెయిల్ చేస్తుంది.వినియోగదారులు మరింత తెలుసుకునేందుకు అనువుగా అనుభవాన్ని సేవలను వేగంగా అందించేలా తీర్చిదిద్దారు.

## 30 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**వెల్దుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మండలంలోని పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని మండల పశు వైద్యాధికారి రసజ్ఞ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కళాన్‌శెట్టిపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తుగా గాలికుంటు వ్యాధి ప్రబలకుండా మండల వ్యాప్తంగా గోజాతి 2,141, గేదెలు 6,786 మొత్తం 8927 పశువులకు అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకాలు వేయడంవల్ల పశువులు బలహీన పడకుండా ఉంటాయన్నారు. రైతు సోదరులు ఈ అవాకశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమలో వెటర్నరీ సిబ్బంది ఫజలోద్దీన్, వేణుగోపాల్, ఖాజా పాల్గొన్నారు.

**తల్లిపాల ప్రాధాన్యత గురించి అవగాహన పెంపొందించుకోవాలి**

శంషాబాద్,ఆగస్టు1,ప్రభాతవార్త : ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం తల్లిపాలపై అవగాహన పెంపొందించే దిశలో మొట్టమొదటి లోగోను ఆవిష్కరించింది.ఈ లోటో ప్రేమతో తల్లిపాలను పట్టించడం మరియు జీవితం కోసం పోషణ అవసరాన్ని సూచిస్తుంది.తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సమీక్ష (ఎన్ఎఫ్‌హెచ్ఎస్ -5 : 2019-21) గణాంకాలు ఎన్ఎఫ్‌హెచ్ -4లో 54.99శాతం నుంచి ఎన్ఎఫ్‌హెచ్ -5లో 63.7శాతంకి ఆరు నెలలలోపు ప్రత్యేకంగా తల్లిపాలు తాగే పిల్లల శాతంలో అత్యధిక అభివృద్ధిని నమోదు చేశాయని వెల్లడించింది.ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...తల్లిపాలు అమ్యూలమైనవి కనుకునే దానిని ద్రవ బంగారం అని కూడా పిలుస్తారు.మన పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన మరియు యంగ్ ఇండియా నిర్మాణం సాధ్యమవుతుందని పిల్లల కోసం బలమైన రోగనిరోధక శక్తిని నిర్మించడంలో సహాయపడే భవిష్యత్తులో వారి మంచి ఆరోగ్యానికి పునాది వేసే ప్రతిరోధకాలను సమృద్ధిగా కలిగి ఉన్న మొదటి పోషకాహారం తల్లిపాలు అని పేర్కొన్నారు.

## గ్రామానికి నిధులు మంజూరు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన మంజూరు చేయాలని కుమ్మరిగూడ గ్రామస్థుల మంగళవారం జడీ ప్చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిని నగరంలో తన నివాసంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోనమోని రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో కలిశారు. అదేవిధంగా ఈనెల 3న గురువారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనితారెడ్డి మాట్లాడుతూ.... మారుమూల గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్‌యాదవ్, నర్సింలు,పాపిరెడ్డి, అవిలాష్‌గౌడ్, శ్రీనివాస్, రవి, యాదయ్య తదితరులు ఉన్నారు.

## లయన్స్‌క్లబ్‌కు మల్టిపుల్ అవార్డులు



. అవార్డులు స్వీకరిస్తున్న అవార్డుల గ్రహీత

**ఆమనగల్లు, ఆగస్టు01, ప్రభాతవార్త:**
లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లుకు పలు విభాగాలలో అవార్డులు లభించాయి. లయన్స్ మల్టిపుల్ డిస్టిక్ 320ఏ స్థాయి అవార్డుల ప్రధానంలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్‌కు చెందిన పలువురులకు అవార్డులు వరించాయి.నేత్ర విభాగంలో చేసిన సేవలకు గాను క్లబ్ మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్‌రెడ్డికి విజన్ లీడర్ అవార్డు లయన్ జి. చెన్నకిషన్‌రెడ్డి, మల్టిపుల్ రీజియన్ చైర్మన్‌గా బావండ్ల వెంకటేశ్, ఉత్తమ అధ్యక్షుడిగా కరుణాకర్‌రెడ్డితోపాటు ఉత్తమ పిఆర్‌ఓగా ఎంఏ పాషలకు మల్టిపుల్ స్థాయి అవార్డులు లభించాయి. సికింద్రాబాద్‌లోని కెవిఆర్ కన్వెక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన గేలా కార్యక్రమంలో అవార్డులను ప్రకటించారు. మల్టిపుల్ 320ఏ క్లబ్ పరిధిలో మొత్తం 603 క్లబ్‌లు పనిచేస్తున్నాయని క్లబ్ పిఆర్‌ఓ తెలిపారు. మల్టిపుల్ చైర్మన్ లయన్ విద్యాసాగర్‌రెడ్డి, ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ లయన్ బాబురావు, మాజీ ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ సునీల్‌కుమార్, ఎల్‌సిఎఫ్ ఏరియా లాడ్ నరేందర్‌రెడ్డిల సమక్షంలో అవార్డులు ప్రకటించారు. ఉత్తమ సేవల అవార్డులు సాధించిన వారిని మాజీ గవర్నర్లు జి.చెన్నకిషన్‌రెడ్డి,జూలూరి రమేశ్‌బాబు, మెండెం చంద్రశేఖర్,నటరాజ్ యాదయ్యగుప్త, క్లబ్ అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, కొరివి వెంకటయ్య,ఎంగలి బాలకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఆగస్టు1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల పుల్లమ్మ మరణించింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలు,లక్ష్మీనారాయణ గౌడ్ ఒక వెయ్యి మొత్తం రూ.4వేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్,వెంకటయ్య, కృష్ణయ్య,శేఖర్, చెన్నయ్య, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఇంచార్జీగా వడ్డే రాజు



జిల్లా కో ఇంచార్జీగా నియమితులైన రాజు నియమాక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఆగస్టు1,ప్రభాతవార్త :**
ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని మహేశ్వరం కేంద్రంగా నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తీక్ మాదిగ సమక్షంలో రంగారెడ్డి జిల్లా ఎంఎస్ఎఫ్ కో ఇన్‌చార్జీగా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన వడ్డె రాజును నియమించి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తీక్ మాదిగ నియమాక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భవిష్యత్తులో జిల్లాలోఉన్న విద్యార్థి సమస్యలపై పోరాడాలని సూచించారు.ఎస్సీ వర్గికరణ ఉద్యమంలో మాదిగ ఉపకులాల విద్యార్థులను భాగస్వామ్యం చేసి సామాజీక న్యాయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు సుధాకర్,జిల్లా ఇన్‌చార్జీ చిరంజీవి,జిల్లా కో ఇంచార్జీ శ్రీకాంత్,జిల్లా నాయకులు ప్రశాంత్ ,ఎమ్మార్పిఎస్ జిల్లా కో ఇంచార్జీ పోతుగంటి కృష్ణ,జిల్లా నాయకులు నవీన్,గ్రామ ఎమ్మార్పిఎస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు సురేష్, ఎంఎస్ఎఫ్ గ్రామ ఉపాధ్యక్షుడు దుబ్బ సాయి ,బొర్ర నవీన్,బొర్ర మహేందర్,ఎదుల మచ్చేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 1,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలో బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎదిర, ముష్టిపల్లి, జిల్లెడు, చౌదరిగూడ గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల శంఖు స్థాపనలు, ప్రారంబోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు మహిళ సమాఖ్య సర్వసభ్య సమావేశం

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు1,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల మహిళ సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపిఎం రామస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:30 లకు సమావేశం ప్రారంబం అవుతుందని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళ సంఘాల సభ్యులు పాల్గొనాలని ఆయన సూచించారు.

## వృద్దులకు రగ్గులు పంపిణీ

**తలకొండపల్లి ఆగస్టు1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన 20మంది వృద్ధులకు ముత్యాల మాణిక్య రెడ్డి రగ్గులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,చంద్రశేఖర్ రెడ్డి,రేణు రెడ్డి,కృష్ణయ్య,రాజు,కొమ్ము,చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతు,తాగునీటి ట్యాంక్‌లకు నిధులు మంజూరు

**-కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలకు రూ.7.40 కోట్లు**
**-సిఎం కెసిఆర్,ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లకు కృతజ్ఞతలు : నాయకులు**



నిధులు మంజూరు పత్రాలను చూపిస్తున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఆగస్టు1,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి మళ్లీ చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు అవుతుందని బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో విలేకరుల సమావేశంలో సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో మిగిలిపోయిన రోడ్ల మరమ్మతులకు ,తాగునీటి వాటర్ ట్యాంకులకు ముఖ్యమంత్రి కెసిఆర్ భారీగా నిధులు మంజూరూ చేసిన ప్రోసిడింగ్‌లను ఆయన చూపించారు.కడ్తాల్ దొంగ రోడ్డు నుంచి వీరన్నపల్లి వరకు వెళ్లే 5 కిలోమీటర్ల రోడ్డుకు 1.5 కిలోమీటర్ల లింగరావుపల్లి రోడ్డుకు 1 కోటి రూపాయలు,ఆమనగల్ మండల పరిధిలోని సింగంపల్లి వెళ్లే 5 కిలోమీటర్ల రోడ్డు 3 కోట్ల రూపాయలు,మిడ్జిల్ నుంచి వెల్జాల్ వెళ్లే రోడ్డులోని మాదాయపల్లి వరకు పోయే రోడ్డుకు 40లక్షల చొప్పున మొత్తం కల్వకుర్తి నియోజకవర్గంలోని రోడ్ల కోసం 7.40 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు.తాగునీటి కోసం తలకొండపల్లి మండల పరిధిలోని మదాయపల్లి గ్రామానికి 60లక్షల వాటర్ ట్యాంకు నిర్మాణానికి 22 లక్షలు రూపాయలు, చౌదర్‌పల్లి గ్రామంలోని 60 లక్షల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 22 లక్షలు ,దాస్య తండాకు 20వేల లీటర్ల గాను 12 లక్షల రూపాయల చొప్పున మొత్తం తాగునీటికి 56 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మిగిలిపోయిన అన్ని పెండింగ్ పనులు పూర్తయ్యేందుకు కృతనిచ్చే ఎంతో చేస్తున్నాడని జైపాల్ యాదవ్‌కు ముఖ్యమంత్రి సహకారం మరువలేనిదని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులగా గుర్తించి వారి మన్ననాలను పొందాడని వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింప చేశాడని వికలాంగులను గుర్తించి వారికి ఇస్తున్న 3116 రూపాయలకు అదనంగా వెయ్యి రూపాయలు కలిపి రూ.4016ల చెల్లిస్తుండడం అభినందనీయమన్నారు.రాష్ట్రంలోని ప్రజలందరికి మనసులో కెసిఆర్ ఉన్నాడని రాబోయే ఎన్నికల్లో మళ్లీ మూడోసారిగా ముఖ్యమంత్రిగా చంద్రశేకర్ రావు చూడబోతున్నట్లు ఆయన చెప్పుకోచ్చారు.ఆయన వెంట సర్పంచ్‌లు చంద్రయ్య ,హైమావతి,రమేష్,నాయకులు కిషన్ ,దస్తగిరి,తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి




జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న పంచాయితీ కార్మికులు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 1,(ప్రభాతవార్త):**
గ్రామ పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తు గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారంతో 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా పంచాయితీ కార్మికులకు సిపిఐ, ఏఐటీయుసి నాయకులు మద్దతు పలికారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా బుద్దుల జంగయ్య మాట్లాడుతూ గ్రామంలో చెత్త చెదారాన్ని ఎత్తి వేస్తు గ్రామాలను సుందరంగా తీర్చి దిద్దుతున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డురమని అన్నారు. ప్రభుత్వం మొండి వైకరి విడనాడి పంచాయితీ కార్మికులకు రూ.19500, కరోబార్‌లకు రూ.26500ల వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటయ్య, ఏఐటియుసి నాయకులు రమేష్, నర్సింహులు, కారోబార్‌లు తిరుమలేష్, గోపాల్, పాండు, శంకర్, రమేష్, మహెష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ సైదులుగౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాలని బీఎస్పీ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు కర్రె శ్రీశైలం డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని తహసీల్దార్ సైదులుగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాటా్లడుతూ....11వ పీఆర్సీ ప్రకారం మినిమం బేసిక్ రూ.19వేలు వేతనంగా చెల్లించాలన్నారు. జీవో నెం.60 ప్రకారం స్వీపర్లకు, డ్రైవర్లకు, కారోబార్లకు రూ.19.500 వేతనంగా చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఈసీఐ, పీఎఫ్, ఆరోగ్య బీమా కల్పించి, సెలవులను, ఆర్జీత సెలవులుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీని వాస్, రవికుమార్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# మణిపూర్ హింసతో ప్రపంచం ముందు తలదించుకున్న దేశం

**-ప్రధాని మోడీ ఇప్పటికీ నోరు విప్పకపోవడం దురదృష్టం**

**మొయినాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
గత రెండు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అల్లర్లు, హింసాత్మక సంఘటనలు, మహిళలపై దాడులు, చర్చిలు, క్రైస్తవులపై దాడులు వంటి క్రూర సంఘటనలను చూస్తే ప్రపంచ దేశాల ముందు భారత దేశం తలదించుకోవాల్సిన దుస్థితి వచ్చిందని మెథడిస్ట్ జిల్లా అధికారి రెవరెండ్ బి.విజయరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి భారత దేశంలోని మణిపూర్ రాష్ట్రంలో జరిగిన కులఅహంకార, మతపరమైన దాడులు, అల్లర్లను తీవ్రంగా ఖండించిందని అన్నారు. మహిళలను భరత మాతలుగా గౌరవించే భారత దేశంలో మహిళలను నగ్నంగా ఊరేగించడం, వారిపై లైంగిక దాడి, హత్యలు చేయడం భారత జాతి సిగ్గుపడేలా చేసిందని విజయరత్నం ఆందోళన వ్యక్తం చేశారు. మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి, తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెవరెండ్ విజయరత్నం మాటల్లాడుతూ అసలు దేశంలో రాజ్యాంగం అమల్లో ఉందా, లేక ప్రభుత్వాల ఇష్టారాజ్యంగా పాలన నడుస్తోందా అని నిలదీశారు. ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని మతాలకు సమాన హక్కులు ఉన్నాయని, వాటిని హరించే అధికారం ఎవరికి లేదని అన్నారు. మణిపూర్ సంఘటనలపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తే, వారిపై అత్యాచారాలు, హత్యలు సాగించి, గృహదహనాలు, ఆస్తుల విధ్వంసం యధేచ్ఛగా జరిగితే ప్రధాని మోడీ ఒక ప్రకటన చేసి మణిపూర్ ప్రజలకు భరోసా ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. మణిపూర్‌లో క్రైస్తవులపైనా, చర్చిల మీద దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మణిపూర్ హింసాత్మక సంఘటనలు రాతియుగం నాటి కన్నా అధ్వాన్నంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ సునీల్‌కుమార్, బిహెచ్ఎల్ మెథడిస్ట్ పాస్టర్, రెవరెండ్ ఎం. దానియేలు, మంగళవారం మెథడిస్ట్ పాస్టర్, హిమాయత్‌నగర్ పాస్టర్ రె.గిడియోన్, రె.ఇమ్మానియేలు, చిలుకూరు పాస్టర్ శాంసన్, శాంసన్, పాస్టర్ జోయల్ ఇమ్మానియేల్, హెచ్ఆర్‌సి యూత్ అడ్వయిజర్ రె.బి.సుధాకర్, రె.ఆర్ ప్రియ రాజ్, మొయినాబాద్ జిల్లా యూత్ అధ్యక్షుడు కాడిగళ్ల ప్రణయ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు బోడ రాహుల్, యూత్ అడ్వయిజర్ చేవెళ్ల ప్రభచరణ్, మెథడిస్ట్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, మొయినాబాద్ మండల బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




మొయినాబాద్ మెథడిస్ట్ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన సంఘటనలకు వ్యతిరేకంగా చేపట్టిన శాంతియుత ర్యాలీ

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా కార్మిక నాయకుడు రఘు

**- అభినందనలు తెలిపిన వీర్లపల్లి శంకర్, గిరిజన నాయకులు**



రఘును సన్మానిస్తున్న వీర్లపల్లి శంకర్, గిరిజన నాయకులు.

**షాద్‌నగర్, ఆగస్టు 1, (ప్రభాతవార్త) :**
గిరిజన నాయకుడిగా, కార్మిక నాయకుడిగా నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం శ్రమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఉన్నతికై కృషిచేస్తున్న కార్మిక నాయకుడు రఘు సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమిస్తూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ రఘుకు నియామక పత్రం అందజేశారు. దీంతో షాద్‌నగర్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు పెద్ద ఎత్తున ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘుకు అభినందన సభను స్థానిక అందెమోహన్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘును టీపీసీసీ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, గిరిజన నాయకులు, కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, గిరిజన, కార్మికుల కోసం నిరంతరం శ్రమించే రఘుకు రాష్ట్ర ఎస్టీ సెల్ కోఆర్డినేటర్‌గా పదవీని కేటాయించడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని ఆయన రఘును అభినందిచారు. అదేవిధంగా పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి గుర్తింపు ఉంటుందని ఆయన గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించిన ఈ పదవీకి వన్నె తెచ్చేలా అన్ని వర్గాలవారిని కలుపుకొని పనిచేస్తూ ముందుకు వెళ్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా తనకు ఈ పదవీ కేటాయించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె మోహాన్, గిరిజన నాయకుడు శ్రీనునాయక్, యువజన నాయకుడు ఖాదీర్, ముబారక్, సీనియర్ నాయకుడు సీతారాంనాయక్, లింగారెడ్డిగూడ ఆశోక్, గిరిజన నాయకులు శ్రీనునాయక్, డి.రాజు నాయక్, సుక్యనాయక్, గోపాల్ నాయక్, రఘు నాయక్, రాజు నాయక్, శ్రీను నాయక్, మోహాన నాయక్, గోపాల్‌నాయక్, సంజు నాక్, మెగ్య, రమేష్, బాబునాయక్, రాజు, శ్రీను,, శంకర్, నరేష్, శంకర్, కె.శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా



చీర్యాల గ్రామంలోని మల్లిఖార్జున,బీరప్ప దేవాలయాలకు తన సొంత నిధులతో అభివృద్ధి చేయడానికి 4 లక్షల రూపాయలు ఇస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర,ఆగస్టు1,ప్రభాతవార్తః**
దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని చీర్యాల గ్రామంలోని తన సొంత నిధులు 10 లక్షలతో మల్లిఖార్జున స్వామి దేవాలయంకి 5 లక్షలు,బీరప్ప దేవాలయానికి 5 లక్షలు ఇస్తానని హమీ ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం మంత్రి మొదటగా 4 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్ తుంగ ధర్మేందర్,మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీనివాస్,వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభం

**కడ్తాల్,ఆగస్టు 1 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో ఎంపిపి నిధుల నుంచి సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు సోమవారం ఎంపిపి కమ్లి మొత్య నాయక్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ముద్విన్ ఎంపిటిసి నిర్మల కసినాథ్‌రెడ్డి, ఉపసర్పంచ్ వినోద్, వార్డు మెంబర్లు అలాగే ముద్విన్ నాయకులు వెంకటయ్య, వెంకటేష్, కంగారి నర్సింహ, జంగం శ్రీను, మల్లేష్, శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపిపి

## మెట్రో రైలు కూతతో మారనున్న రూపురేఖలు

**-సిఎం కెసిఆర్,కెటిఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం**
**-ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ,రాజకీయ ప్రముఖులు**



నందిగామలో కెసిఆర్-కెటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**నందిగామ ఆగస్టు1,ప్రభాతవార్త :**
అభివృద్ధి-సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాతలు సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్ చిత్రపటాలకు మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డితో పాటు పలువురు రాజకీయ నాయకులు క్షీరాభిషేకం చేశారు. నందిగామ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గులాభీ నేతలు పండగ వాతావరణంలో సంబురాలు జరుపుకున్నారు.హైదరాబాద్ నుండి శంషాబాద్ ,కొత్తూరు,నందిగామ మీదుగా షాద్‌నగర్ వరకు మెట్రోరైలు ఏర్పాటు చేయాలని తెలంగాణ కెబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల హార్షం వ్యక్తం చేశారు.మెట్రో రాకతో కోత్తూరు -నందిగామ మండలాలతో పాటు షాద్‌నగర్ షాన్‌దార్ నగరంగా అత్యాధునిక సౌకర్యాలతో విల్లసిల్లనుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.మెట్రో ఏర్పాటు నిర్ణయం హార్షించదగినదని,ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు,మంత్రి కెటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ ఎం.విఠల్,బండోని గూడ సర్పంచ్ జెట్ట కుమార్,బిఆర్ఎస్ నాయకులు ఎండి బెగ్,తుప్పుడు నర్సింలు, శివ్వగల్ల, రమేష్, నరసింగ్ రావు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్‌లు పంపిణీ



పాఠశాలలో విద్యార్థులకు బస్ పాస్‌లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ బాబు యాదవ్

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్వంత ఖర్చుతో చేయించిన బస్ పాస్‌లను గ్రామ సర్పంచ్ బాబు యాదవ్ మంగళవారం పంపిణీ చేశాడు. పూడూర్ పాఠశాలలకు ఇతర గ్రామాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉండాలని స్వంత ఖర్చు వెచ్చింది బస్‌పాస్‌లను చేయించానని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపాడు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యుడు హన్మంత్‌రెడ్డి, నాయకులు శంకర్, నగేష్, బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



విద్యార్థులను పాఠశాలలను చేర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**యాచారం, ఆగస్టు 1 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఉన్న ఫౌల్ట్రీ ఫామ్స్‌లో వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చిన ఎంతో మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారు. అయితే వారి పిల్లలు మాత్రం విద్యకు దూరంగా ఉంటున్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొంగరి జంగయ్య, ఉపాధ్యాయ బృందం ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు యంజాల చంద్రకాంత్ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి వాళ్లలో అవగాహన కల్పించి ఒప్పించారు. ఎట్టకేలకు మంగళవారం వారిని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జంగయ్య ఆధ్వర్యంలో పాఠశాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మల్లేపల్లి ప్రభాకర్, పంది సుధాకర్, కొమ్ము ప్రవీణ్, మూలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి



కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

**యాచారం, ఆగస్టు 1 ప్రభాతవార్త**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతిని మంగళవారం యాచారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, ప్రజాతంత్ర ఉద్యమ బాధ్యులు ఎ. నర్సింహ, సిహెచ్. పుష్ప కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రాంతంలో దున్నే వాడికి భూమి పంచాలని, వెట్టి చాకిరీ నశించాలని, కూలీ పెంచాలని ఎర్ర జెండా నాయకత్వంలో జరిగిన పోరాటంలో ముఖ్య పాత్ర వహించి గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున భూ పోరాటాలు చేసి భూస్వాముల కబంద హస్తాల్లో దాచుకున్న వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కృష్ణమూర్తికి, ఎర్ర జెండాకు ఉందన్నారు. భవిష్యత్‌లో కృష్ణమూర్తి ఆశయసాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్ర జెండా నాయకత్వంలో పేదలకు పంచిన భూములు ప్రభుత్వం పరిశ్రమల పేరుతో ప్రజల వద్ద నుండి బలవంతంగా తక్కువ ధరకు గుంజుకుని కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్న పరిస్థితి ఉందన్నారు. ధరణి వచ్చిన తరువాత పేదల భూముల సమస్యలు పరిష్కారం కాకుండా నేటికీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. పేదల భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి మస్కు అరుణ, జిల్లా నాయకులు జంగయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. జంగయ్య, జగన్, కృష్ణ, సోమయ్య, యాదయ్య, జంగయ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.

## శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాచారం, ఆగస్టు 1 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని కురిమిద్ద గ్రామానికి చెందిన పంది శివకుమార్ గత ఐదు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం అదే గ్రామానికి చెందిన జర్నలిస్టు పంది శ్రీనివాస్ వ్యక్తిగతంగా రూ. 10 వేలు నగదును శివకుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. భాదిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ జ్యోతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపాలిటికి చెందిన ప్రమీలకు మంజూరైన రూ 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, అదే విదంగా స్వప్నకు మంజూరైన రూ52,500ల చెక్కుకు కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి లబ్ధిదారులకు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. పేదలకు మెరుగైన వైద్యం చేయించుకోవడానికి సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతున్నదని, లబ్ధిదారులు ఈ నిధులను సద్వినియోగపర్చుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు సందీప్‌గౌడ్, మహేష్ యాదవ్, రమేష్, వరుణ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**-మండల పశువైద్యాధికారి వెంకట్ రాజు**



పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారి

**పెద్దేముల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**
పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి వేయించాలని మండల పశువైద్యాదికారి డా.వెంకట్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దేముల్, గొట్లపల్లి గ్రామాలలో ఆవులకు, ఎద్దులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డా.వెంకట్‌రాజు మాట్లాడుతూ ఆగస్టు నెలలో మండలంలోని అన్ని గ్రామాలలో పశువైద్య శాఖ అధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి పశువులకు ఉచితంగా టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి ఆవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వ్యాధి సోకిన పశువులు నీరసించిపోవడం,నోరు, గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు, పుండ్లుగా మారి నొప్పి వల్ల మేత ,నీరు తీసుకోక చనిపోతాయని అన్నారు.అంతేగాకుండా నోరు నుంచి చొంగ కారడం, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోవడం జరుగుతుందని అన్నారు. దీని నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. 3 నెలల వయసు దాటిన దూడలకు, పెద్ద పశువులకు, చూడి పశువులకు ఏడాదికి రెండు సార్లు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మోహన్‌రావు, చంద్రశేఖర్, శేఖర్, ఇమ్రాన్, నరేందర్, సిద్దిక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వంత డబ్బులతో సిసి రోడ్ల నిర్మాణం



మేడ్చల్‌లోని తుమ్మ చెరువుకట్టపై వేస్తున్న సిసి రోడ్డును పరిశీలిస్తున్న మహేందర్‌రెడ్డి తదితరులు

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపల్ ప్రజల రవాణ ఇబ్బందులను తొలగించేందుకు తమ స్వంత డబ్బులు వెచ్చించి సిసి రోడ్డు వేయిస్తున్నామని బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్, కార్మికశాఖ మంత్రి తనయుడు మహేందర్‌రెడ్డి అన్నాడు. మేడ్చల్ మున్సిపాలిటిలోని తుమ్మ చెరువు కట్టపై కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి స్వంత నిధులతో వేయిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి, కౌన్సిలర్ సుహాసినితో కలిసి మంగవారం పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించిన మంత్రి ఎప్పిటికప్పుడు వసతులు కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపాడు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో స్వంత నిధులు వెచ్చించి సిసి రోడ్లు వేయిస్తున్నామని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకుడు నర్సింహరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలకు తెగించి కుంటలో ఈదుకుంటూ వెళ్లి లైన్ సరిచేసిన లైన్‌మెన్

**-వర్షాలకు తెగిన ఏర్పుమళ్ళ,బురాన్‌పూర్ 11కేవీ లైన్‌లు**

**- కుంటలో ఈదుకుంటూ వెళ్ళి లైన్ సరిచేసిన లైన్‌మెన్**

**బొంరాస్‌పేట్, ఆగస్టు1, ప్రభాతవార్త ః**
గతవారం రోజుల కురిసిన వర్షాలకు చెరువులు,కుంటలు, వాగులు పూర్తిస్థాయిలో నిండి జలకళను సంతరించుకున్నాయి. బొంరాస్‌పేట్ మండలపరిధిలో నిండిన కుంటలో ఉన్న 11కేవీ వైర్లు తెగిపోవడంతో వాటిని సరిచేసేందుకు నీటిలో ఈదుకుంటూ వెళ్ళి లైన్‌మెన్లు గోపాల్,ఉదయ్‌కుమార్,గోపాల్ సరిచేయడం జరిగింది.బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలోని సుద్ద కుంట,బురాన్‌పూర్ తాటికుంటలో వైర్లు తెగిపోవడంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.ఆ సమయంలో సంబంధిత లైన్‌మెన్ గోపాల్ విద్యుత్ సరఫరా ఎక్కడ నుండి ఆగిపోయిందని గుర్తించి పనిని ప్రాణంగా ప్రేమించి ప్రాణాలకు తెగించి ప్రమాదకర పరిస్థిలో ఉన్న కూడా నిండిన కుంటలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సరఫరాను మెరుగుపరచి గ్రామాల్లో వెలుగులు నింపారు.ఇందుకు మండల విద్యుత్‌శాఖలో పనిచేసే జూనియర్ లైన్‌మెన్,సిబ్బందే నిదర్శనం.విధి నిర్వహణలో వారు చూపిన తెగువకు మండల ప్రజలు మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సహయకుడు రాములు ఉన్నారు.



లైన్‌ను సరిచేస్తున్న లైన్‌మెన్ గోపాల్

# ఉడకనంటున్న కూరగా'యా'లు

**-పైపై కి టమాట ధరలు**
**-కోడి కూరకు సరి తూగుతున్న టమాట**

**వికారాబాద్,ఆగస్టు 01, ప్రభాతవార్త:**
ఏం కొనేటట్లు లేం..ఏమి తినేటట్లు లేం అనే సీని గేయాన్ని తలపిస్తున్నాయి ప్రస్తుత కూరగాయల ధరలు. పెరిగిన కూరగాయల ధరల కారణంగా పప్పు చారే నయం అనే విధంగా సామాన్య, మద్యతరగతి వారి పరిస్థితి నెలకొంది. రోజులు గడిచిన ఇంట్లో కాయగూరల వాసన రావటం లేదని నిరుపేద, మద్యతరగతి కుటుంబాల్లోని చిన్నారులు వంటింటి వైపు ఆశగా ఎదురు చూడాల్సి వస్తుంది. టమాట కూర గురించి చెప్పక్కర్లేదు. నెల రోజులు గడుస్తున్న సామాన్యుల ఇంటి వైపు టామాట విక్రయదారులు రావడం లేదు. కొందరైతే..టమాట కూర బదులుగా కోడి కూర వండుకుని తినేస్తున్నారు. కోడి కూర ధరకు సైతం టమాట సరి తూగడంతో మాంసాహార ప్రియులు కోడికూరనే నయం అని టమాటకు బదులు చికెన్ కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో రోజు చికెన్ ధర కంటే టమాట ధర హెచ్చుగా ఉండటంతో కోడి కూర కు టమాట పోటీ పడుతుంది. కూరగాయల మార్కెట్ రూ.500 తీసుకుని వెళ్తే..కనీసం సగం బ్యాగు నిండా కూరగాయలు రావట్లేదని వినియోగదారులు వాపోతున్నారు. గతంలో రూ.300 ఖర్చు చేస్తే వారానికి సరిపడా కూరగాయలు వచ్చేవని, ప్రస్తుతం రెండింతలు ఖర్చు చేసిన వారానికి సరిపడా కూరగాయలు రావడం లేదని పలువురు గృహిణిలు వాపోతున్నారు.

**-రాజును మించిన టమాట...**

కూరగాయాల్లో రారాజు గా వంకాయను అభివర్ణిస్తుంటారు. దీంతో పెళ్లి తదితర విందుల్లో శాఖాహార ప్రియుల కోసం తప్పనిసరి వంకాయనే వండుతారు. ప్రస్తుతం వంకాయ ధర కంటే టమాట ధర మూడింతలు పెరగడంతో, విలాసంగా భావించే వారి విందులో టామాట కూర ధర్శనమిస్తుంది. ప్రస్తుతం టమాట ధర ఆకాశన్నంటుతుండటంతో టామాట కూర విందులో ఏర్పాటు చేయడం గొప్పగా భావిస్తున్నారు. ఈ మద్య జరిగిన పలు విందుల్లో టమాట కూర దర్శనమివ్వడంతో చర్చనీయాంశమవుతుంది. గతంలో ఆదివారం వస్తే చికెన్ తిన్నాము అనే వారు..ప్రస్తుతం టమాట కూర తిన్నాము అనే స్థాయికి టమాట చేరుకుంది. కూరగాయల రారాజు వంకాయ, మాంస ప్రియుల రారాజు కోడి కూర స్థానాన్ని టమాట అదిగమించిందని పలువురు చమత్కరించుకుంటున్నారు.

**-మరో మూడు వారాల పాటు ఇదే ధరలు కొనసాగవచ్చు**
**ః వెంకట్‌రెడ్డి, ఏఎంసీ సెక్రటరీ**

కూరగాయల ధరలు పెరగడానికి ముఖ్య కారణం వినియోగదారుల అవసరాలకు తగ్గట్లుగా రైతులు కూరగాయలు పండించకపోవడమే. గతంలో సరైన ధర రాకపోవడంతో టమాటలను బజార్లలో పారవేసి పోయిన ఘటనలు ఉన్నాయి. ప్రస్తుతం టమాట ధరలు పెరగడంతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారు. అధిక మొత్తంలో రైతులు టమాట, ఇతర కూరగాయలు పండించి ఉంటే ధరలు సాధారణ స్థాయిలో ఉండేవి. డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తి లేకపోవడమే ధరల పెరుగు దలకు కారణం. ఏదిఏమైన రైతుకు సరైన ధర లభించే విధంగా కృషి చేయడమే తమయొక్క ముఖ్య విధి. టమాట రైతులు లాభదాయకంగా ఉండటం తమకు ఎంతో సంతోషాన్నిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి తెలిపారు.



వికారాబాద్ లోని రైతు బజార్

### ప్రస్తుత కూరగాయల ధరలు

| | | | |
|---|---|---|---|
| టమాట కిలో | -రూ.170 | చిక్కుడు కిలో | -రూ.75 |
| వంకాయ కిలో | -రూ.40 | గోకర కాయ కిలో | -రూ.55 |
| బెండకాయ కిలో | - రూ.50 | బీట్‌రూట్ కిలో | -రూ.45 |
| పచ్చి మిర్చీ కిలో | - రూ.115 | క్యాప్సికం కిలో | -రూ.50 |
| కాకర కాయ కిలో | - రూ.55 | ఆలుగడ్డ కిలో | -రూ.30 |
| బీరకాయ కిలో | - రూ.60 | కీర కిలో | -రూ.30 |
| క్యాబేజీ కిలో | -రూ.25 | బుడుమ కాయ కిలో | -రూ.20 |
| బీర్నీస్ కిలో | -రూ.110 | సొరకాయ కిలో | -రూ.20 |
| క్యారెట్ కిలో | -రూ.80 | ఉల్లిగడ్డ కిలో | -రూ.30 |
| క్యాలిఫ్లవర్ కిలో | -రూ.25 | అల్లం కిలో | -రూ.190 |
| దొండకాయ కిలో | -రూ.45 | వెల్లుల్లి కిలో | -రూ.140 |

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపిపి రఘుమారెడ్డి

**మహేశ్వరం, ఆగస్టు 1, (ప్రభాతవార్త) :**
ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారరులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ రఘుమారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు ప్రజా సమస్యలపై ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రఘుమారెడ్డి మాట్లాడుతూ... సమన్వయంతో సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని అన్నారు. రైతులకు నార్లను మహేశ్వరంలోనే అందజేసేటట్లు తగు చర్యలు తీసుకోవాలని దబిల్‌గూడ సర్పంచి బుగ్గని శంకర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు పండ్లతోటల పెంపకానికి ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ నర్సింహులు సూచించారు. గ్రామ పంచాయతీ పక్కా భవనాలకు రూ.20లక్షలు సరిపోవడం లేదని రూ.1కోటికి పెంచాలని సర్పంచి బుగ్గని శంకర్ అన్నారు మహేశ్వరం హాస్టళ్లలలో ఉంటున్న విద్యార్థులు సాయంత్రం వేళల్లో బయట తిరుగుతున్నారని దానిని అరికట్టాలని కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ సూచించారు. హాస్టల్‌లలో చదివే విద్యార్థులకు బెడ్‌షీట్లు, పిల్లోలను సమకూర్చాలని కేసీతాండ సర్పంచి మోతిలాల్‌నాయక్ అన్నారు. అర్హులైన వారందరికి సహకార బ్యాంకులలో రాజకీయాలకు అతీతంగా లోన్లను అందజేయాలని మాణిక్యమ్మ గూడ సర్పంచి చంద్రయ్యగౌడ్ అన్నారు. దళిత బంధు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతను ఇవ్వాలని సర్పంచులు చంద్రయ్యగౌడ్, శంకర్, రాఘవేందర్‌గౌడ్, మనోహర్, సురేష్ అన్నారు. సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన పనులను అధికారులు యుద్ద ప్రతిపాదికన పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్, సహకార బ్యాంకు ఛైర్మన్ మంచె పాండుయాదవ్, తహసీల్దార్ మహమూద్ అలీ, ఎంపీడీఓ నర్సింహులు, డీఎల్‌పీఓ అమృత, ఎంఈఓ కృష్ణయ్య, ఎంపీఓ రవీందర్ రెడ్డి, ఏఈలు సుధాకర్‌రెడ్డి, చక్రపాణి, ఆర్ అండ్ బి డీఈ సరిత, మండల వ్యవసాయ అదికారి నాగమణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




. సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, తదితరులు

## మున్సిపాలిటీల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి



**పరిగి ఆగస్టు 1,ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పరిగి మున్సిపాలిటీలో పండుగలా బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.పరిగి పట్టణ కేంద్రంలోని 11,12,15 వ వార్డులలో మున్సిపాలిటీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు వార్డులలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు,శంకుస్థాపనలు చేశారు.బస్తీలలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుని వెంటనే సంబధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అవసరం ఉన్న చోట నూతన మంచినీటి ట్యాంక్‌లను,నూతన బోర్‌లు, పైపుల్,అండర్ డ్రైనేజీ వ్యవస్థ,సిసి రోడ్డు ,వీధి దీపాలను నిర్మాణం చేపడతామని అన్నారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరిస్తామని తెలియజేశారు.అనంతరం ఆయా వార్డుల మహిళలు నాయకులు పూలమాల శాలువాలతో ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్,పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు,సినియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి ,కౌన్సిలర్లు ఎదిరే కృష్ణ,మునీర్,వెంకటేష్,రవీంద్ర,నాగేశ్వర్,రవి కుమార్, మౌలానా,పట్టణ అధ్యక్షుడు మంగు సంతోష్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ ,మహిళా అధ్యక్షుడు లక్ష్మి,కమిషన్ శ్రీనివాసన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు,కాలని వాసులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలతో కలిసిమెలిసి ఉండాలి : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**కుల్కచర్ల ఆగస్టు 1ప్రభాతవార్త :**
పోలీసులు ప్రజలతో కలిసిమెలిసి ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీన్ కోటిరెడ్డి డిఎస్‌పి కరుణాసాగర్‌రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీలో బాగంగా రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెండింగ్‌లో ఉంచరాదని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు.మొత్తం అన్ని విభాగాలలోనూ కుల్కచర్ల పోలీస్ స్టేషన్ అధికారుల పనితీరు బాగుందని కొనియాడారు.ఇదే తరహాలో ఇక ముందు కూడా పనితీరును కొనసాగిస్తూ మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.అధికారులు ఉన్నతాదికారుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని కొన్ని కఠిన సమయాల్లో ప్రజలకు సహకారాలు అందిస్తూ రక్షించేందుకు పోలీసులు ముందు వరుసలో ఉండాలని తెలిపారు.సైబర్ నేరాగాళ్ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా కుల్కచర్ల మండల పరిదిలో గ్రామీణ ప్రాంతిలు ఎక్కువగా ఉన్నందున నేరాలు,ఆత్మహత్యలు,రోడ్డు ఆక్సిడెంట్లు రోడ్డు రవాణా,విద్య తదితర విషయాలపై అవగాహన పెంపొందించాలని తెలిపారు.వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్లు,సీటు బెల్టులు ధరించి ట్రాఫిక్ నియమాలను పాటించేలా అవగాహన పెంచాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఫిర్యాదు అందిన వెంటనే పోలీస్ అధికారులు స్పదించాలని ముఖ్యమైన కఠినమైన ఫిర్యాదులు అందితే వెంటనే ఉన్నతాదికారులకు సమాచారం ఇవ్వాలని 5ఎస్ ఫంక్షన్ వెర్టికల్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఎల్లప్పుడూ సమాజంలో పోలీస్ డిపార్ట్‌మెంట్లో వస్తున్న మార్పులను గ్రహిస్తూ ఆ విధంగా విధులు నిర్వహించాలని ఫ్రెండ్లీ పోలీసింగ్,కమ్యూనిటి పోలీసింగ్ గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు.సిసిటివి ఉపయోగాలు వాటివల్ల చేదించిన కేసుల గురించి ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలోనూ ప్రజలే స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునే విదంగా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.స్టేషన్ పరిదిలో ఉన్న రౌడీలు,సస్పెక్ట్ పైన ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసులు ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ సిబ్బంది యొక్క టర్నౌట్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పరిగి సిఐ వెంకట్రామయ్య,ఎస్ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి కోటిరెడ్డి,డిఎస్‌పి కరుణాసాగర్‌రెడ్డి,

## వైభవంగా శీతల పండుగ



సంప్రదాయ వేషధారణలో గిరిజన కుటుంబం

**ఆమనగల్లు ఆగస్టు1,ప్రభాతవార్త :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి తండాలో మంగళవారం గిరిజన సంప్రదాయ బద్ధంగా కుటుంబ సభ్యుల గిరిజనం శీతల వేడుకలు వైభవంగా జరుపుకున్నారు.కులదైవానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.సాయంత్రం తండాలో భారీ ఊరేగింపు నిర్వహించి సందడి చేశారు. ఊరేగింపును తిలకించడానికి ప్రజలు పెద్దఎత్తున తండాకు చేరుకున్నారు.

## పేద విద్యార్థులకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది

**కీసర, ఆగస్టు4, ప్రభాతవార్తః**
పేద విద్యార్థులకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని నాగారం మున్సిపల్ 15 వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం సత్యనారాయణ కాలనీలో నివాసం ఉండే కార్తీక్ ఎంబిబిఎస్ ఆర్థిక స్థోమత లేక పుస్తకాలు కొనుగోలు చేయడానికి తనవంతు సహయంగా 12 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.తరువాత తన చదువుకు సహయ సహకారాలు ఉంటాయని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



పేద విద్యార్థి కార్తీక్‌కి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్న 15 వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి

## బండి సంజయ్‌ని అభినందించిన బుక్క వేణుగోపాల్



బండి సంజయ్‌ను సన్మానిస్తున్న బిజెపి నేతలు

**శంషాబాద్ ఆగస్టు1,ప్రభాతవార్త :**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ సన్మానించారు.బండి సంజయ్ కుమార్‌ను బిజెపి అధిష్టానం వర్గం ఇటీవల జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. కాగా మంగళవారం ఉదయం బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లి బండి సంజయ్ కుమార్‌ను శాలువా పూల మాలతో సన్మానించారు.సమర్థవంతమైన నాయకుడు సంజయ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణలో బిజెపికి తిరుగులేని విధంగా పటిష్టమైందని బుక్క వేణుగోపాల్ తెలిపారు.జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో దేశవ్యాప్తంగా పార్టీని పటిష్టం చేయడం కోసం ఆయన సేవలు వినియోగించుకోవాలని అధిష్టానం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు.

## వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన



మాటూర్‌లో పత్తి పొలాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

**దౌల్తాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్తః**
ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గోపాల్ పరిశీలించారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మాటూర్ గ్రామంలో పర్యటించిన ఆయన రైతుల పంట పొలాలను సందర్శించారు. పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగించేందుకు రైతులకు సలహాలు, సూచనలు చేశారు. పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగించాలని, పత్తి పొలాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎరువులను 3 సమాన భాగాలుగా 30, 60, 90 రోజులకు ఒకసారి వేయాలన్నారు. మొక్కలకు 7 నుంచి 10 సెంటి మీటర్ల దూరంలో ఎరువులు వేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శ్రీపతిరెడ్డి, మదరప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి



టిపిఎస్ క్రిష్ణనగర్ కాలనీలో సీసీ రోడ్డు వేయడానికి స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర,ఆగస్టు1,ప్రభాతవార్తః**
బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.మంగళవారం గోధుమకుంట గ్రామంలోని టిపిఎస్ క్రిష్ణనగర్ కాలనీ ఫేస్ 3లో జాతీయ జెండా నుండి రాజు ఇంటి వరకు మంత్రి తన సొంత నిధులతో సీసీ రోడ్డు వేయుటకు హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం కాలనీలో తిరుగుతూ ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,చీర రజిత శ్రీ మహేష్,సామల ప్రేమ్‌రాధ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథగౌడ్,నాచారం పద్మ, మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ని కలిసిన నాగారం చైర్మన్



జిల్లా అడిషనల్ కలెక్టర్‌ని విజయేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, ఆగస్టు1, ప్రభాతవార్తః**
మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి డిఆర్‌సి సెంటర్ యొక్క ల్యాండ్,మైనార్టీ ల్యాండ్ గురించి అడగడం జరిగిందన్నారు.వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ల్యాండ్ డిపార్ట్‌మెంట్‌కు ఫార్వర్డ్ చేయించారని తెలిపారు.అనంతరం రెవెన్యూ అన్ లా ఇంఛార్జ్ చంద్రవతిని కలవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

**కీసర, ఆగస్టు1, ప్రభాతవార్తః**
వర్షాకాలంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి సరిత సూచించారు.మంగళవారం బోగారంలోని వివేకానంద కాలేజీ,బాలుల గురుకుల పాఠశాలలో గ్రామాలలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ విద్యార్థులకు కం క్లైటీస్ ఒకరి నుండి ఒకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ ప్రతాప్,సూపర్‌వైజర్ చండీదేవి,ఏఎన్ఎం ఇందిర,ఆశ కార్యకర్తలు వినోద, పుష్పలత తదితరులు పాలొన్నారు.



విద్యార్థులు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సరిత